हल्दीघाटी - कविता- श्यामनारायण पाण्डेय

~~~~~~~<<<<<<<>>>>>~~~~~~~~~

హల్దీఘాటీ - శ్యామ్ నారాయణ్ పాండే

~~~~~<><><>~~~~~~~<><><>~~~

తెనుగు సేత:

వనం వేంకట వరప్రసాదరావు

~~~~~~~<><><>~~~~~~~~

बकरों से बाघ लड़े,
भिड़ गये सिंह मृग-छौनों से।
घोड़े गिर पड़े गिरे हाथी,
पैदल बिछ गये बिछौनों से ॥1॥

గొర్రెలతో పులులు తలపడె
సింహము తలపడె జింకపిల్లలతో
గుర్రములూ ఏనుగులూ కూలెను
కరకు శయ్యకొరిగెను కాల్బలము

हाथी से हाथी जूझ पड़े,
भिड़ गये सवार सवारों से।
घोड़ों पर घोड़े टूट पड़े,
तलवार लड़ी तलवारों से।।2।।

ఏనుగులూ ఏనుగులూ తలపడె
రౌతులు రౌతులతో తెగ కలబడె
హయములపై హయములు విరుచుకుపడె
కత్తులు కత్తులు ఖంగున కలబడె

हय-रूण्ड गिरे, गज-मुण्ड गिरे,
कट-कट अवनी पर शुण्ड गिरे।
लड़ते-लड़ते अरि झुण्ड गिरे,
भू पर हय विकल बितुण्ड गिरे।।3।।
~~~~~~~

గుఱ్ఱపు మొండెము లేనుగు తుండము
లంట నరకబడి ఖండ ఖండములు
గజముల తలలు ఘన రిపుగణము
ధరపై రాలిరి తండ తండములు

क्षण महाप्रलय की बिजली सी,
तलवार हाथ की तड़प-तड़प।
हय-गज-रथ-पैदल भगा भगा,
लेती थी बैरी वीर हड़प।।4।।

మహాప్రళయక్షణములలో పిడుగై
మెరిసిన కరవాలము తహ తహ రిపు
హయముల గజముల రథముల బంట్లను
కకావికలు జేసెను కబళించెను

क्षण पेट फट गया घोड़े का,
हो गया पतन कर कोड़े का।
भू पर सातंक सवार गिरा,
क्षण पता न था हय-जोड़े का।।5।।

త్రుటిలో ఉదరము చీలిన గుఱ్ఱము
కూలెను కళ్ళెము లొదిలెను రాలెను
ధరపై భీతావహుడౌ రౌతు
త్రుటిలో మాయము గుఱ్ఱము, రౌతు!

चिंग्घाड़ भगा भय से हाथी,
लेकर अंकुश पिलवान गिरा।
झटका लग गया, फटी झालर,
हौदा गिर गया, निशान गिरा।।6।।

హయము భయముతో ఘీంకరించుచూ

పరుగులెత్తెను పడెను మావటి అంకుశపాణి
ఘాత పాతమై చిరిగె తోరణం
అంబారీ ఒరిగెను గురి తప్పెను

कोई नत-मुख बेजान गिरा,
करवट कोई उत्तान गिरा।
रण-बीच अमित भीषणता से,
लड़ते-लड़ते बलवान गिरा।।7।।

నత ముఖుడై ఒక డసువులు బాసి
కూలెను; ఒకడట ఒత్తిగిల్లినటు
యుద్ధ మధ్యమున కడు భీషణముగ
పోరి పోరి ఘన బలుడూ కూలెను

होती थी भीषण मार-काट,
अतिशय रण से छाया था भय।
था हार-जीत का पता नहीं,
क्षण इधर विजय क्षण उधर विजय।।8

మహా భయంకర ప్రహారములతో
భయానకంబయె భండనభూమి
జయాపజయముల జాడ తెలియదే!
జయ మొక క్షణ మిట మరియొక క్షణమట

कोई व्याकुल भर आह रहा,
कोई था विकल कराह रहा।
लोहू से लथपथ लोथों पर,
कोई चिल्ला अल्लाह रहा।।9।।

వ్యాకులు డొకనిది మూల్గుడచ్చట
వికలుని దొకనిది నీల్గుడిచ్చట

రక్తసిక్తములు శవములపైబడి
హా దేవాయని ఘోషలెవరివో

धड़ कहीं पड़ा, सिर कहीं पड़ा,
कुछ भी उनकी पहचान नहीं।
शोणित का ऐसा वेग बढ़ा,
मुरदे बह गये निशान नहीं।।10।।

మొండెము ఎచటో శిరమది ఎచటో
ఆనవాలు లేకున్నవి అన్నీ
రక్తప్రవాహపు వేగ మింతదన
కొట్టుకు పోయిరి మృతు లెవరెవరో

मेवाड़-केसरी देख रहा,
केवल रण का न तमाशा था।
वह दौड़-दौड़ करता था रण,
वह मान-रक्त का प्यासा था।।11।।

చూచుచుండె మేవాడ్ సింహము
సరదా కాదది మారణ రణము
పరుగు లెత్తుచూ రణమొనరించెను
రుధిరము మరిగిన రిపుగజ సింహము

चढ़कर चेतक पर घूम-घूम
करता मेना-रखवाली था।
ले महा मृत्यु को साथ-साथ,
मानो प्रत्यक्ष कपाली था।।12।।

మాతృభూమి ఘన మానరక్షకుని
కయ్యెను చేతక్ వృషభవాహనము
మృత్యుదేవతకు తోడై వచ్చెను

రాణాయో మరి మహాకాలుడో

रण-बीच चौकड़ी भर-भरकर
चेतक बन गया निराला था।
राणा प्रताप के घोड़े से,
पड़ गया हवा को पाला था।।13।।

యుద్ధ మధ్యమున కదం తొక్కెను
నాల్గు కాళ్ళపై నలువుగ చేతక్
రాణాప్రతాప్ అశ్వధాటికి
వాయువు లడగెను అడలిరి రిపులు

गिरता न कभी चेतक-तन पर,
राणा प्रताप का कोड़ा था।
वह दोड़ रहा अरि-मस्तक पर,
या आसमान पर घोड़ा था।।14।।

కొరడా ఝుళిపింపులు లే వదిలింపులు
తనంత తానుగ చెలగెను చేతక్
అరి మస్తకముల ఆకసవీధుల
చెంగున గంతులు వేసెను చేతక్

जो तनिक हवा से बाग हिली,
लेकर सवार उड़ जाता था।
राणा की पुतली फिरी नहीं,
तब तक चेतक मुड़ जाता था।।15।।

గాలికి పొద కదలాడి నంతలో
రౌతును మోసుకు నెగురును చేతక్
రాణా చూపులు తిప్పునంతలో
గిర్రున తను వెనుదిరుగును చేతక్

कौशल दिखलाया चालों में,
उड़ गया भयानक भालों में।
निभीर्क गया वह ढालों में,
सरपट दौड़ा करवालों में।।16।।

చలనములో తన కుశలత చూపెను
ఎగిరె భయానక బల్లెము లందున
నిర్భీతిగ కేలుల డాలు లందున
కత్తుల నడుమన దూకెను చేతక్

है यहीं रहा, अब यहां नहीं,
वह वहीं रहा है वहां नहीं।
थी जगह न कोई जहां नहीं,
किस अरि-मस्तक पर कहां नहीं।।17।

ఇచ్చట నుండెను లే దిచ టిపుడు
అచ్చట నుండెను లే దచ టిపుడు
తాను లేని దగు చోటు లే దెచట
రిపు శిరముల తను! లేని దెచ్చట?

बढ़ते नद-सा वह लहर गया,
वह गया गया फिर ठहर गया।
विकराल ब्रज-मय बादल-सा
अरि की सेना पर घहर गया।।18।।

పొంగే నదిలా తరంగములతో
హోరున పారెను పారెను నిలిచెను
కరాళ కర్కశ కాలమేఘుమై
శత్రుసేనపై బడి గర్జించెను

भाला गिर गया, गिरा निषंग,

हय-टापों से खन गया अंग।
वैरी-समाज रह गया दंग
घोड़े का ऐसा देख रंग।।19।।

బల్లెము జారెను ఖడ్గము జారెను
గుర్ఱపు డెక్కలు డొక్కల చీరెను
శత్రు సమూహము నివ్వెర పోయెను
చేతక్ చేవకు బిత్తర పోయెను

चढ़ चेतक पर तलवार उठा
रखता था भूतल-पानी को।
राणा प्रताप सिर काट-काट
करता था सफल जवानी को।।20।।

చేతక్ నెక్కిన రౌతు ఖడ్గము
పైకి లేచెను పదును మెరిసెను
తలలు తరిగి పడగొట్టెను ధరపై
రాణా యవ్వన మయ్యె సఫలము

कलकल बहती थी रण-गंगा
अरि-दल को डूब नहाने को।
तलवार वीर की नाव बनी
चटपट उस पार लगाने को।।21।।

గలగల పారిన దా రణగంగ
ఖల రిపుదళమును గొనె మునుగంగ
వీరఖడ్గ మొక నావ! చెలంగు
వీరు డద్దరిని జేర్చు సరంగు!

वैरी-दल को ललकार गिरी,
वह नागिन-सी फुफकार गिरी।

था शोर मौत से बचो,बचो,
तलवार गिरी, तलवार गिरी।।22।।

శత్రుదళముపై సవాలు విసిరెను
కోడెత్రాచులా బుసబుస లెగసెను
మృత్యువొచ్చినది పారి పొండనుచు
అరిచిన రాణా ఖడ్గము మెరిసెను

पैदल से हय-दल गज-दल में
छिप-छप करती वह विकल गई!
क्षण कहां गई कुछ, पता न फिर,
देखो चमचम वह निकल गई।।23।।

హయదళ గజదళ కాల్బలములలో
చిర చిర లాడుచు దూరెను చీరెను
క్షణ మెచటి కేగెనో జాడ లేదు యిక
చూడు చూడు తళ తళతో వెలువడె

क्षण इधर गई, क्षण उधर गई,
क्षण चढ़ी बाढ़-सी उतर गई।
था प्रलय, चमकती जिधर गई,
क्षण शोर हो गया किधर गई।।24।।

క్షణ మటు వెళ్ళెను క్షణమిటు వెళ్లెను
క్షణ ముప్పెన వలె ఎగసెను దిగెను
మెరయుచు వెడలిన తావుల విలయము
క్షణ మెచ టదియని చెలగెను ఘోష

क्या अजब विषैली नागिन थी,
जिसके डसने में लहर नहीं।
उतरी तन से मिट गये वीर,

फैला शरीर में जहर नहीं।।25।।

ఎంత చిత్రమౌ విష నాగినియో
కాటు వేయుటకు ఎగయుట లేదు
తృటిలో మడిసిరి వీరులు వారలు
తనువున విషవ్యాప్తియు కనరాదు

थी छुरी कहीं, तलवार कहीं,
वह बरछी-असि खरधार कहीं।
वह आग कहीं अंगार कहीं,
बिजली थी कहीं कटार कहीं।।26।।

చురకత్తి యట పెను ఖడ్గ మిట
పెను బల్లెము అచ్చట పదునిచట
అట అగ్గియట ఇటు నిప్పులట
అట విద్యుత్ప్రభలు, కఠారి యిట

लहराती थी सिर काट-काट,
बल खाती थी भू पाट-पाट।
बिखराती अवयव बाट-बाट
तनती थी लोहू चाट-चाट।।27।।

తలలు తరిగి తను రెపరెప లాడె
రౌద్రతస్ ధరణి దడదడ లాడె
విసరి వేసి అవయవముల నటు నిటు
రిపు రుధిరము రుచులానె లొటలొట

सेना-नायक राणा के भी
रण देख-देखकर चाह भरे।
मेवाड़-सिपाही लड़ते थे
दूने-तिगुने उत्साह भरे।।28।।

రాణా సేనా నాయకులంతా
రణము గాంచి రణరక్తిని గొన
మేవాడ్ సైనికులు ఉత్సాహముగా
ద్విగుణము త్రిగుణము లరు లవ పోరిరి

क्षण मार दिया कर कोड़े से
रण किया उतर कर घोड़े से।
राणा रण-कौशल दिखा दिया
चढ़ गया उतर कर घोड़े से।।29।।

క్షణకాలము తన ఖడ్గము ఝుళిపించి
వేసెను అశ్వము దిగి యని జేసెను
రాణా రణకౌశలము చూపెను
గుర్రముపై ధరపై పోడ చూపెను

क्षण भीषण हलचल मचा-मचा
राणा-कर की तलवार बढ़ी।
था शोर रक्त पीने को यह
रण-चण्डी जीभ पसार बढ़ी।।30।।

క్షణము రణగొణ ధ్వనులు రేగెను
రాణా ఘన కరవాలము సాగెను
రక్తము త్రాగెద నను ధ్వని రేగెను
రణ చండిది చరచర జిహ్వా సాగెను

वह हाथी-दल पर टूट पड़ा,
मानो उस पर पवि छूट पड़ा।
कट गई वेग से भू, ऐसा
शोणित का नाला फूट पड़ा।।31।।

గజదళముపై నతడు విరుచుకు పడెను

మృత్యువై రిపుల పైపై బడెను
వేగ ధారలకు భూమి చీలునన
రుధిరపాత మద్ధరణిపై బడెను

जो साहस कर बढ़ता उसको
केवल कटाक्ष से टोक दिया।
जो वीर बना नभ-बीच फेंक,
बरछे पर उसको रोक दिया।।32।।

సమీపింప జను సాహసవంతుల
చూపులతోనే నిలువరించెను
వీరుడనని ఒక డూడి పడినచో
శూలాగ్రముపై నిలిపి వేసెను

क्षण उछल गया अरि घोड़े पर,
क्षण लड़ा सो गया घोड़े पर।
वैरी-दल से लड़ते-लड़ते
क्षण खड़ा हो गया घोड़े पर।।33।।

క్షణ మెగిరి పడును రిపురాజి వాజిపై
వైరి మూకతో పోరి పోరి యొక
క్షణము నిద్ర గొను గుర్రముపై
క్షణ మశ్వముపై నిలబడి తలపడును

क्षण भर में गिरते रूण्डों से
मदमस्त गजों के झुण्डों से,
घोड़ों से विकल वितुण्डों से,
पट गई भूमि नर-मुण्डों से।।34।।

క్షణములోన పడి పోవు మొండెములు
రిపు మదగజముల తొండములు

గుర్రములకు బెదిరెడు గజములతో
బద్దలయ్యె భువి మొండి తలలతో

ऐसा रण राणा करता था
पर उसको था संतोष नहीं
क्षण-क्षण आगे बढ़ता था वह
पर कम होता था रोष नहीं।।35।।

అలాంటి రణ మొనరించెను రాణా
ఎలాంటి సంతస మవకను లోన
క్షణ క్షణము ముందుకు కొనసాగె
ఐనా తగ్గని రోషము రేగె

कहता था लड़ता मान कहां
मैं कर लूं रक्त-स्नान कहां।
जिस पर तय विजय हमारी है
वह मुगलों का अभिमान कहां।।36।।

పోరుచు పలికెను 'మాన్ సిం'గెచట?
వాని రక్తమున స్నానము చేసెద
దాన మన జయము స్థిరము చేసెద
ఆ మొగలుల అభిమాని ఎచ్చట?

भाला कहता था मान कहां,
घोड़ा कहता था मान कहां?
राणा की लोहित आंखों से
रव निकल रहा था मान कहां।।37।।

బల్లె మడిగె మాన్ సింగు ఎక్కడ?
అశ్వ మడిగె మాన్ సింగు ఎక్కడ?
రాణా రక్తపు టగ్ని నేత్రముల

రవ్వ లడిగె మాన్ సింగు ఎక్కడ?

लड़ता अकबर सुल्तान कहां,
वह कुल-कलंक है मान कहां?
राणा कहता था बार-बार
मैं करूं शत्रु-बलिदान कहां?।।38।।

పోరుచు అక్బర్ పాదుషా ఎచట?
కుల కళంకుడదె! మాన్ సింగెచట?
పదే పదే అది యడిగెను రాణా
ఎక్కడ? ఎక్కడ? శత్రు బలిచ్చెద!

तब तक प्रताप ने देख लिया
लड़ रहा मान था हाथी पर।
अकबर का चंचल साभिमान
उड़ता निशान था हाथी पर।।39।।

అప్పటి కచ్చట గాంచెను రాణా
మాన్ సింగు పోరుట కరి పైన
చంచలు డక్బరు స్వాభిమానిపై
గురి యా కరిపై నెగిరే అరిపై

वह विजय-मन्त्र था पढ़ा रहा,
अपने दल को था बढ़ा रहा।
वह भीषण समर-भवानी को
पग-पग पर बलि था चढ़ा रहा।।40।

విజయమంత్రమును పఠింప జేస్తూ
దళమును పురోగమింపగ జూస్తూ
భీషణ భండన భద్రకాళికి
అడుగడుగున బలి అడిగి యిచ్చెను

फिर रक्त देह का उबल उठा
जल उठा क्रोध की ज्वाला से।
घोड़ा से कहा बढ़ो आगे,
बढ़ चलो कहा निज भाला से।।41।।

ఇక శరీర రక్తము సలసల మరిగెను
క్రోధ జ్వాలలో భగభగ మండెను
అశ్వరాజమా! ముందుకు పదమనె
బల్లెముతో నువు ముందుకురుకు మనె

हय-नस नस में बिजली दौड़ी,
राणा का घोड़ा लहर उठा।
शत-शत बिजली की आग लिये
वह प्रलय-मेघ-सा घहर उठा।।42।।

నరనరముల విద్యుత్ప్రవాహమై
రాణా అశ్వము అలయై ఎగిసెను
భగ భగ సెగలై పిడుగై మండెను
ప్రళయమేఘమో యన గర్జించెను

क्षय अमिट रोग, वह राजरोग,
ज्वर सांन्निपात लकवा था वह।
था शोर बचो घोड़ा-रण से
कहता हय कौन, हवा था वह।।43।।

క్షయ మొండి వ్యాధి, ఆ రాజయక్ష్మ,
ఇటు సన్నిపాత జ్వర, పక్షవాతములు!
హయమా రణ మిక వలదని అరుపు!
హయ మను నెవరది సుడిగాలి కదా!

तनकर भाला भी बोल उठा

राणा मुझको विश्राम न दे।
बैरी का मुझसे हृदय गोभ
तू मुझे तनिक आराम न दे।।44।।

బలముగ బల్లెము తానూ పలికెను
నాకు విశ్రాంతి నీయకు రాణా!
రిపులకు నాచే హృదయ క్షోభయౌ
క్షణమైనను విశ్రాంతి నీయకు

खाकर अरि-मस्तक जीने दे,
बैरी-उर-माला सीने दे।
मुझको शोणित की प्यास लगी
बढ़ने दे, शोणित पीने दे।।45।।

రిపుల తలలు తిని బతుకనిమ్ము నను
నాకిక శత్రుల పుర్రెల మాలలు
రక్తదాహమయె నను చననిమ్ము
అరుల రుధిరంబు తాగగనిమ్ము

मुरदों का ढेर लगा दूं मैं,
अरि-सिंहासन थहरा दूं मैं।
राणा मुझको आज्ञा दे दे
शोणित सागर लहरा दूं मैं।।46।।

రిపుల పీనుగల పోగు చేసెద
అరి సింహాసన నాశము చేసెద
రాణా! నాకిక ఆనతినిమ్ము
రుధిర సాగరపు లహరి చూపెద

रंचक राणा ने देर न की,
घोड़ा बढ़ आया हाथी पर।

वैरी-दल का सिर काट-काट
राणा चढ़ आया हाथी पर।।47।।

లేశము జాగొనరించడు రాణా!
ఏనుగు పైబడె రాణా గుర్ఱము
శత్రు శిరంబుల తుంచి తుంచి యా
ఏనుగు పైబడె వడి గొని రాణా

गिरि की चोटी पर चढ़कर
किरणों निहारती लाशें,
जिनमें कुछ तो मुरदे थे,
कुछ की चलती थी सांसें।।48।।

పర్వత శిఖరము పై పైకెక్కి
రవికిరణము లా శవముల జూచెను
వందలు వేలుగ కళేబరమ్ములు
కొందరు కొన ఊపిరి కొడిగట్టి

वे देख-देख कर उनको
मुरझाती जाती पल-पल।
होता था स्वर्णिम नभ पर
पक्षी-क्रन्दन का कल-कल।।49।।

పదే పదే పడిపోయిన వారిని
క్రమ క్రమంగా నశించుపోవుట
చూస్తూ నభమున బంగరు వెలుగులు
పక్షుల రోదన కలకలం బయె

मुख छिपा लिया सूरज ने
जब रोक न सका रूलाई।
सावन की अन्धी रजनी

वारिद-मिस रोती आई।।50।।

శోకమాపుకొన జాలని సూర్యుడు
కుమిలి కుమిలి తన ముఖము దాచుకొనె
శ్రావణ యామిని కారుచీకటుల
వర్షధారలయె శోకధారలు!

~~వనం వేంకట వరప్రసాదరావు